Namaste Telangana D1-02/12/17

# ప్రచార మెట్రో



రోజూ లక్ష మంది వరకు మెట్రో సేవలను వినియోగించుకోవడం.. ప్రయాణ సమయంలో లక్షలాది మందిని ఆకర్షిస్తుండటంతో మెట్రోరైలు ద్వారా తమ బ్రాండ్లకు ప్రచారం కల్పించేందుకు పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ ప్రచారంలో తెలంగాణ పర్యాటక శాఖ ముందు వరుసలో నిలిచింది. రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పుణ్యక్షేత్రాలు, ప్రకృతి సంపదను పరిచయం చేయడంతోపాటు.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే చిత్రాలతో.. ఆకట్టుకునే క్యాన్వాస్లతో బోగీలపై ముద్రించారు. ఇది ప్రయాణికులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ప్రధాని మోదీ మెట్రోరైలుని ప్రారంభించిన తర్వాత ప్రయాణం చేసింది ఇదే రైల్లో కావడం గమనార్హం.